పిల్లనగ్రోవిని కావాలని
నీ పెదవులపైనె నిలవాలని
నీ అధరములో మధువులనాని
హాయిగ నిన్నె పాడాలని
ఉన్నదిరా ఒక కోరిక
అన్నదిరా ఈ రాధిక

౧. నీ యెద పాన్పుపై నేను పవ్వళించాలని
నీ అనురాగమ్ములో నేను పరవశించాలని
ఉన్నదిరా ఒక కోరిక
అన్నదిరా ఈ రాధిక

౨. నేను చకోరిని కావాలని నిన్నే నిన్నే పిలవాలని
నీ చిరునవ్వుల వెన్నెలలోని ఆనందములో తేలాలని
ఉన్నదిరా ఒక కోరిక
అన్నదిరా ఈ రాధిక